## క్లుప్తంగా

### మహిళా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం నిర్వహించనున్న మహిళా సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి కోరారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలందరూ బీజేపీని గెలిపించేందుకు కృషిచేయాలని కోరారు. మహిళా సమ్మేళానికి మహిళలు పెద్ద తరలిరావాలని కోరారు. సమావేశంలో రావెళ్ల కాశమ్మ, తార పాల్గొన్నారు.

### బీజేపీ చేనేత సెల్ జిల్లా కన్వీనర్‌గా శ్రీనివాస్


నియామక పత్రం అందుకుంటున్న శ్రీనివాస్

చండూరు : బీజేపీ చేనేత సెల్ జిల్లా కన్వీనర్‌గా గట్టుప్పల గ్రామనికి చెందిన వర్కాల శ్రీనివాస్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామక పత్రాని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి, చేనేత సెల్ రాష్ట్ర కో–కన్వీనర్ మిర్యాల వెంకటేశం, పార్లమెంట్ జిల్లా కో–కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ శుక్రవారం జిల్లా కేంద్రంలో అందించారు. ఈ కార్యక్రమంలో రాపోలు గోపీనాథ్, కర్నాటి రవితేజ, గుర్రం ప్రదీప్ పాల్గొన్నారు.

### ఘనంగా రథోత్సవం


రథాన్ని లాగుతున్న భక్తులు

చండూరు : మండలం పరిధిలోని చామలపల్లి గ్రామంలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి రథోత్సవాన్ని శుక్రవారం ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### నేడు మోటివేటర్ బాలలత రాక

చిట్యాల: పట్టణంలోని కేటీఎస్ స్కూల్‌లో శనివారం నిర్వహించనున్న గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ నిర్వాహకురాలు, ప్రముఖ మోటివేటర్, మాజీ ఐఏఎస్ మల్లవరపు బాలలత రానున్నట్లు ఆ స్కూల్ ప్రిన్సిపాల్ బోడ్డు యాదగిరిగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### డీసీసీ ఉపాధ్యక్షుడిగా జగన్‌రెడ్డి

మర్రిగూడ: మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన మేకల జగన్‌రెడ్డిని డీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ శుక్రవారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగన్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

### బీసీ అభ్యర్థులను గెలిపించాలి

మర్రిగూడ: బహుజన సామాజిక వర్గం ఏక తాటిపై ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చెరుకు శ్రీరాములుగౌడ్ కోరారు. . శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణ ఆధిపత్యానికి బానిసలు కావొద్దని కోరారు.

### అజ్జిలాపురంలో పిడుగుపాటు

మర్రిగూడ : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం వర్షం కురిసింది. అజ్జిలాపురంలోని ఓ రైతు పొలంలో పిడుగు పడగా సమీపంలో ఉన్న కొన్ని తాటిచెట్లు దగ్ధమయ్యాయి.

### రాష్ట్రస్థాయి కవి సమ్మేళనానికి ఎంపిక


సుధీర్‌బాబు

చండూరు: చండూరు సాహితీ మేఖల సభ్యుడు, తెలుగు భాషోపాధ్యాయుడు మద్దోజు సుధీర్ బాబు రాష్ట్రస్థాయి కవి సమ్మేళనానికి ఎంపికయ్యారు. తెలంగాణ కవుల సంఘం, కళాసూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21న రవీంద్రభారతిలో నిర్వహించే రాష్ట్రస్థాయి కవి సమ్మేళనానికి సుధీర్‌బాబు రచించిన ధర్మగంట కవిత ఎంపికైంది. కవిత చదివి వినిపించడానికి సంస్థల నిర్వాహకులు సుతారపు వెంకటరమణ, అనుముల ప్రభాకరాచారి నుంచి ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా సుధీర్‌బాబును పలువురు ప్రముఖులు అభినందించారు.

# కమనీయం.. రాములోరి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ రమేష్‌గౌడ్ తదితరులు, కోలాటం వేస్తున్న చిన్నారులు, యువతులు

రామగిరి (నల్లగొండ): శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రామగిరిలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో రమణీయంగా సీతారాముల రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అలంకరించిన రథంపై సీతారామచంద్రస్వాముల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. భక్తుల రామనామాలతో ఊరేగింపు కొనసాగింది. వికాస తరంగిణి సభ్యుల విష్ణు సహస్ర నామ పారాయణ, డప్పు కళాకారుల విన్యాసాలు, చిన్నారుల కోలాటాలతో స్వామి వారి రథానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మలమోహన్ రెడ్డి, కౌన్సిలర్ బుర్రి చైతన్య, ఈఓ జయరామయ్య, తేలుకుంట్ల శ్రీనివాసులు, పారేపల్లి శ్రీనివాస్, అనిల్‌రెడ్డి, వెంకన్న, ప్రభాకర్ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

మర్రిగూడ : మర్రిగూడ జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డితోపాటు ఖుదాబాక్షపల్లి, సరంపేట, దామెర బీమనపల్లి, వట్టిపల్లి, యరగండ్లపల్లి గ్రామాల్లోని పలువురు బీఆర్‌ఎస్ నాయకలు, కార్యకర్తలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం మునుగోడు క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుగోడుతోపాటు రాష్ట్ర ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై పలు పార్టీల వారు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, పాక నగేష్‌యాదవ్, గండికోట హరికృష్ణ, సిలివేరు విష్ణు, మాదం వెంకటయ్య, కల్లు నవీన్‌రెడ్డి, వర్కాల వెంకటేష్, లక్ష్మయ్య, వర్కాల యాదయ్య, కృష్ణగౌడ్‌పాల్గొన్నారు.


జెడ్పీటీసీ సురేందర్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

### కాంగ్రెస్ పార్టీలో చేరిక

చండూరు(గట్టుప్పల్): గట్టుప్పల్ మండలం పరిధిలోని అంతంపేట గ్రామ మాజీ సర్పంచ్ మాదగాని శేఖర్‌గౌడ్‌తో పాటు మరికొందరు శుక్రవారం మునుగోడులో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సమక్షంలో చేరారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి మాటలు మాదిగలు విశ్వసించరు

చండూరు : సీఎం రేవంత్‌రెడ్డి మాటలను మాదిగలు విశ్వసించరని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం అన్నారు. మాదిగలకు ఒక్క ఎంపీ స్థానాన్ని కూడా కేటాయించక పోవడం దారుణమన్నారు. ఆయన చండూరులో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రజల ముందు సీఎం స్థాయిలో అబద్ధాలు చెప్పడం సరికాదన్నారు. మాదిగలను పార్లమెంట్‌కు పంపడానికి అవకాశం ఇవ్వకుండా, వర్గీకరణ చేస్తామని మాట్లాడితే నమ్మడానికి మాదిగలు చెవుల్లో పువ్వులు పెట్టుకోలేదన్నారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నల్లగంటి రమేష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా తిరుమల్లేష్ మాదిగ, మండల అధ్యక్షుడు ఇరిగి దుర్గాప్రసాద్ మాదిగ, కురుపాటిశంకర్, ఇరిగి మల్లేశం, కురుపాటి కృష్ణ, జిల్లా నరేష్ పాల్గొన్నారు.

### ఎర్ర జెండా వారసులను గెలిపించాలి

నకిరేకల్ : ప్రజా సమస్యలపై పోరాడే ఎర్రజెండా వారసులను గెలిపించాలని సీపీఎం జిల్లా నాయకురాలు కందాల ప్రమీలా కోరారు. భువనగిరిలో శుక్రవారం సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ నామినేషన్ వేసే కార్యక్రమానికి నకిరేకల్ నుంచి ర్యాలీగా వెళ్లారు.కార్యక్రమంలో వంటిపాక వెంకటేశ్వర్లు, ఏర్పుల తాజేశ్వర్, కృష్ణ, నర్సింహ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మోసాన్ని ప్రజలకు వివరించాలి

● మాజీ ఎమ్మెల్యేలు తిప్పన, కంచర్ల

నల్లగొండ టూటౌన్: కాంగ్రెస్ మోసాన్ని ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. నల్లగొండ పట్టణంలోని వీటీ కాలనీలో నిర్వహించిన కనగల్, నల్లగొండ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. నల్లగొండ నియోజకవర్గంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులే ప్రత్యక్ష సాక్ష్యమని పార్లమెంట్ ఎన్నికల్లో నీలగిరిపై గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించేందుకు కార్యకర్తలు అందరూ సైనికుల్లా పనిచేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, కనగల్ మండల అధ్యక్షుడు అయితే గానియాదయ్య, బకరం వెంకన్న, భిక్షం పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి

### బీజేపీలో చేరిక


బీజేపీలో చేరిన వారితో ఆ పార్టీ నాయకులు

శాలిగౌరారం: మండలంలోని చిత్తలూరు, వంగమర్తి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల 30 మంది సానుభూతిపరులు శుక్రవారం బీజేపీ మండల నాయకుడు రాచమల్ల శ్రీను ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జమ్ము రమేశ్, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, అల్లె రాములు, సుంకరి అంతయ్య, గిరగాని యాదగిరి, అన్నపూర్ణ, శ్యాంసుందర్‌రెడ్డి, నరేశ్ పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

నకిరేకల్ : బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గతంలో ఎంపీగా బూర నర్సయ్యగౌడ్ చేసిన అభివృద్ధి ప్రచార కరపత్రాలను పంపిణీ చేయాలని బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి పందాల సైదులుగౌడ్, నాయకులు యాదయ్య, వజ్జ వీరయ్య, బోనగిరి వీరయ్య, గంజి కల్పన తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్‌లో కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

## నల్లగొండ గడ్డపై కాషాయ జెండా ఎగురవేయాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: నల్లగొండ గడ్డపై కాషాయ జెండా ఎగుర వేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిప్పర్తి మండలం ఇండ్లూరు, నల్లగొండ పట్టణ పరిధిలోని మర్రిగూడ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌కు పలువురు యువకులు బీజేపీలో చేరగా వారికి కాషాయ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన బీజేపీ ఎంపీ అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తామని, పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని కోరారు. నామినేషన్ కార్యక్రమానికి కేంద్రమంత్రి పియూష్ గోయల్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, పిల్లి రామరాజుయాదవ్, దాయం భూపాల్‌రెడ్డి, బీపంగి జగ్జీవన్, పెరిక మునికుమార్, గడ్డం మహేష్, గుండా వినయ్, పల్లె ప్రకాష్ పాల్గొన్నారు.


బీజేపీలో చేరిన యువకులకు కాషాయ జెండా కప్పుతున్న నాగం వర్షిత్‌రెడ్డి

### క్రీడా సామగ్రి అందజేత

కట్టంగూర్ : మండలంలోని కురుమర్తి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సీఎస్‌ఆర్(కమ్యూనిటీ అండ్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)లో భాగంగా స్థానిక సోలార్ కంపెనీ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ ప్రదీప్, డిప్యూటీ మేనేజర్ శ్రీనివాస్ శుక్రవారం బ్యాగ్‌లు, టేబుల్స్, చైర్స్, ఎల్ఈడీ టీవీ, ప్యూరీఫైడ్ వాటర్ ఫిల్టర్‌తో పాటు క్రీడా సామగ్రిని అందజేసి మాట్లాడారు. పాఠశాలకు అనుసంధానంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రం భవనానికి మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రమణారావు, ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, శేఖర్, అంగన్‌వాడీ టీచర్ అనురాధ, సోలార్ కంపెనీ సిబ్బంది ఉన్నారు.

### వనిపాకలలో ఈసీసీ డే

చిట్యాల: మండలంలోని వనిపాకల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం ఇసీసీడే(ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్య విద్యపై గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అంగన్‌వాడీ టీచర్లు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో చిన్నారుల ప్రతిభకు సంబంధించిన కార్డులను తల్లిదండ్రులకు అందజేశారు. అనంతరం పాల్గొన్న వారికి ఓఆర్‌ఎస్ ప్యాకెట్‌లను అందజేశారు. ప్రిస్కూల్ పిల్లలకు ప్రిస్కూల్స్ బుక్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రోజ, అంగన్‌వాడీ టీచర్ జానమ్మ పాల్గొన్నారు.

## శునకానికి సమాధి నిర్మాణం

నార్కట్‌పల్లి: ఎవరైనా వ్యక్తి మరణిస్తే అతడి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సమాధి నిర్మిస్తారు. ఆ సమాధి వద్ద ప్రతి యేటా వారికి ఇష్టమైన ఆహారం పెట్టి నివాళులర్పిస్తారు. అయితే, 14 ఏళ్ల ఇంట్లో పెంచుకున్న శునకం చనిపోతే సమాధి కట్టించారు.. ఆ కుటుంబ సభ్యులు. నల్లగొండ పట్టణంలోని న్యూ వెంకటేశ్వర కాలనీకి చెందిన రిటైర్డ్ తహసీల్దార్ చిలుకూరి విజయ్‌కుమార్–ఇందిర దంపతులు పోమరేనియన్ జాతికి చెందిన కుక్కను చిన్న వయసులోనే తీసుకొచ్చి దానికి క్యాండీ అని పేరు పెట్టి పెంచుకున్నారు. ఇటీవల ఆ శునకం మృతి చెందడంతో నల్లగొండ మండలం బుద్ధారం గ్రామంలోని తమ వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించి సమాధి నిర్మించారు. ఆ శునకం చనిపోయి శుక్రవారానికి నెల రోజులు కావడంతో అది బతికున్నప్పుడు తీసుకున్న ఆహారాన్ని ఆ సమాధి వద్ద ఉంచి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.


శునకం సమాధి వద్ద నివాళులర్పిస్తున్న రిటైర్డ్ తహసీల్దార్ కుటుంబ సభ్యులు

## చెట్టుకు కారు ఢీకొని హెడ్ కానిస్టేబుల్ మృతి


జ్ఞానేశ్వర్ మృతదేహం

రామగిరి(నల్లగొండ): తాటిచెట్టుకు కారు ఢీ కొన్న ఘటనలో హెడ్ కానిస్టేబుల్ మృతి చెందాడు. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి తిప్పర్తి మండల పరిధిలోని పెద్ద సూరారం గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటి జ్ఞానేశ్వర్ (57) రామన్నపేట పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తూ నల్లగొండ జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో నివాసం ఉంటున్నాడు. కాగా ఏపీలోని రాజమండ్రిలో తన బంధువుల అంత్యక్రియల్లో పాల్గొనేందుకు తన కుమారుడు గుంటి శ్రీకాంత్, మిత్రులు తంగరాజు గణేశ్, బొడ్డు జీవన్‌కుమార్‌తో కలిసి ఈ నెల 17వ తేదీన రాత్రి బయలుదేరాడు. 18న అంత్యక్రియల్లో పాల్గొని అదేరోజు రాత్రి తిరిగి నల్లగొండకు కారులో ప్రయాణమయ్యారు. సుమారు రాత్రి 12:30 గంటల సమయంలో పెద్ద సూరారం గ్రామ పరిధిలోని బొల్లెపల్లికి వెళ్లే దారి వద్దకు రాగానే అకస్మాత్తుగా రోడ్డుకు అడ్డంగా అడవి పందులు వచ్చాయి. కారు నడుపుతున్న శ్రీకాంత్ వాటిని తప్పించబోయి కారును పక్కన ఉన్న తాటిచెట్టుకు ఢీకొట్టాడు. దీంతో ముందు సీట్లో కూర్చున్న శ్రీకాంత్ తండ్రి జ్ఞానేశ్వర్‌కు కడుపులో బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. జ్ఞానేశ్వర్ మృతదేహాన్ని నల్ల గొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా గాయాలపాలైనవారు చికిత్స పొందుతున్నారు. మృతుడి భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.రాజు తెలిపారు.

## కాంగ్రెస్‌కు ప్రజలంతా మద్దతు ఇవ్వాలి

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


మాట్లాడుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: రాబోయే లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా మద్దతునివ్వాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. చిట్యాలలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎలాంటి చరిత్ర లేని బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు. ఈ నెల 21న కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శేపూరి యాదయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, జడల చినమల్లయ్య, నాయకులు కంచర్ల వెంకట్‌రెడ్డి, నర్రా మోహన్‌రెడ్డి, ఎద్దులపురి క్రిష్ణ, పిశాటి భీష్మారెడ్డి పాల్గొన్నారు.

### 20వేల మెజార్టీ వచ్చేలా కృషిచేయాలి

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి మండల వ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 20వేల మెజార్టీ వచ్చేలా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్ని మాట్లాడారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీని ఒకరు బాధ్యత తీసుకుని పార్టీ అభ్యర్థి గెలుపునకు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జిల్లా నాయకులు అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి, బండ సాగర్ రెడ్డి, సిద్దగోని స్వామి, పాశం శ్రీనివాస్‌రెడ్డి, జేరిపోతుల భరత్, సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, ప్రజ్ఞాపురం సత్యానారయణ ఉన్నారు.

### గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కట్టంగూర్ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. శుక్రవారం కట్టంగూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాజీ జెడ్పీటీసీలు సుంకర బోయిన నర్సింహ్మా, మాద యాదగిరి, రెడ్డిపల్లి సాగర్, ఎంపీటీసీ పాలడుగు హరికృష్ణ, చింత వెంకటన్నర్సయ్య, మిట్టపల్లి శివశంకర్, రెడ్డిపల్లి వీరస్వామి తదితరులు ఉన్నారు.

## ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

● తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్, కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

శాలిగౌరారం: ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పాలనతోనే సాధ్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మొదటగా శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని పావురాలగూడెంలో గల ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని మార్కెట్ మెయిన్‌రోడ్డు, బాలిశెట్టిగూడెంలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. దశాబ్ద కాలంపాటు తెలంగాణను దోచుకొని దాచుకున్న బీఆర్‌ఎస్‌కు ఎంపీ ఎన్నికల్లోనూ బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, జడ్పీటీసీ ఎర్రరణీల, డీసీసీ నాయకులు అన్నెబోయిన సుధాకర్, చామల మహేందర్‌రెడ్డి, పాదూరి శంకర్‌రెడ్డి, షేక్ ఇంతియాజ్, నూక కిరణ్, చింత ధనుంజయ్య, షేక్ జహంగీర్, బండారు మల్లయ్య, వేముల కిరణ్‌కుమార్, శంకర్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిక

మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌పార్టీ మండల నాయకులు, మాజీ ఎంపీపీ లోకసాని లావణ్య, మాజీ సింగిల్‌విండో చైర్మన్ లోకసాని రంగారెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

● బీఆర్‌ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్

శాలిగౌరారం: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యిందని బీఆర్‌ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాయక్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యలతో కలిసి శుక్రవారం రాత్రి మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేయడంతోపాటూ హైదరాబాద్‌లో భూకబ్జాలకు పాల్పడిన వ్యక్తికి ఆ పార్టీ టికెట్ కేటాయించడం మోసపూరిత పాలనకు నిదర్శనమన్నారు. అనంతరం బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌లను గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, నాయకులు కట్ట వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనివాసులు, మామిడి సర్వయ్య, జేరిపోతుల చంద్రమౌళి, గంట శంకర్ పాల్గొన్నారు.

## ప్రజలు నీటి వృథాను అరికట్టాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఉమేష్

నార్కట్‌పల్లి : వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు నీటి వృథాను అరికట్టాలని ఎంపీడీఓ ఉమేష్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో 14,718 నివాస గృహాలకు ప్రస్తుతం కృష్ణాజలాలు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. 85 ఓహెచ్ఆర్ ట్యాంకుల ద్వారా మండలంలో 6,678 లీటర్ల తాగునీరు సరఫరా అవుతుందని తెలిపారు. గ్రామాలకు సరఫరా చేసే కృష్ణాజలాలను ఫ్లోరోసిస్ పరీక్షలు చేసుకునేందుకు గాను పంచాయతీ వాటర్ సరఫరా చేసే సిబ్బంది వద్ద క్లోరోసిస్ పరీక్షల కిట్లు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. , ఎలాంటి సమస్యలు ఉన్న సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కత్తుల అరుణ్‌కుమార్, సూపరింటెండెంట్ ప్రదీప్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## డ్రైయినేజీ స్లాబ్‌కు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..

కట్టంగూర్ : ఇందిరమ్మ కాలనీలో వసతులు కరువు అనే శీర్షికన శుక్రవారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి గ్రామ పంచాయతీ అధికారులు స్పందించారు. మండలకేంద్రంలోని రెండవ వార్డులోని ఓ ప్రైవేట్ పాఠశాల సమీపంలో ఉన్న డ్రైయినేజీపై ప్రమాదకరంగా ఉన్న గుంతకు మరమ్మతులు చేపట్టారు. రెండవ వార్డులో డ్రైయినేజీలో పేరుకుపోయిన చెత్తచెదారం తొలగించారు. ఇందిరమ్మ కాలనీలో కురుమర్తి రోడ్డు వెంబడి ఉన్న డ్రైయినేజీ కాలువ పూడికను జేసీబీ సాయంతో రెండు రోజుల్లో పూర్తి చేయిస్తామని పంచాయితీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ తెలిపారు ఈ కార్యక్రమంలో జీపీ సిబ్బంది యర్కల సత్తయ్య, శంకర్ తదితరులు ఉన్నారు.


డ్రైయినేజీ స్లాబ్‌కు మరమ్మతులు చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

### ఆర్థికసాయం అందజేత

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన చిట్యాల రంగయ్య (70) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబానికి జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం రూ.5,000 ఆర్థికసాయం పద్మశాలి నాయకుల ద్వారా అందించారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పున్నకిషోర్ , చేనేత పారిశ్రామిక సంఘం కార్య నిర్వాహక అధ్యక్షుడు బావండ్ల శ్రీను, కర్నాటి వెంకటేశం, చెరుకు మురళి, పున్న ఆనంద్, కర్నాటి వీరేశం, పులిపాటి మల్లేష్, చెరుపల్లి నాగేష్, గంజి పెద్దులు, పున్న వెంకటేష్ పాల్గొన్నారు.